క్లుప్తంగా

వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన ర్యాలీలు

కలికిరి: మన మిత్ర వాట్సాప్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్‌పై మండల పరిధిలోని అన్ని సచివాలయాలలో అవగాహన కరపత్రాలతో ప్రచారం, ర్యాలీలు నిర్వహించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రహమ్మద్ రియాజుద్దీన్ తెలిపారు. వాట్సాప్ చాట్ బాట్ ద్వారా ఈ-ధృవీకరణ పత్రాలు, రశీదులు అందనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తల్లి పాలతో ఆరోగ్యం

పెద్దతిప్పసముద్రం: చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే తల్లి పాలు తప్పనిసరిగా పట్టించాల్సిందేనని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని కందుకూరు-వన్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలు,గర్భిణీలకు తల్లి పాల ఆవశ్యకత, పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

మల్లయ్యకొండపై భక్తుల సందడి

తంబళ్లపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో శ్రావణమాసం రెండవ సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో రావడంతో భక్తులు సందడి నెలకొంది. పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామికి ప్రత్యేక పూజలు. అభిషేకాలు చేశారు. భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు. మార్గమధ్యంలో వెలసిన ఏనుమల్లమ్మ ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు శేఖర్, విజయకుమారి దంపతులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పూజలు,అభిషేకాలతో భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.


చదువుతో పాటు సంగీతంలో రాణించాలి

మదనపల్లె సిటీ: విద్యార్థులు చదువుతో పాటు సంగీతంలో కూడా రాణించాని బీజేపీ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సొసైటీకాలనీలోని విజయభారతి ఉన్నత పాఠశాలలో విజయభారతి మ్యూజిక్ అకాడమీని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రారంభించారు. విద్యార్థులకు సంగీతం కూడా ఒక పాఠ్యాంశమన్నారు. సంగీతం నేర్చుకోవడం వల్ల ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారన్నారు. ప్రతి పాఠశాలలో సంగీత అకాడమీలు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో మ్యూజిక్ అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.సేతు,ప్రిన్సిపాల్ నిశ్చల సేతు, బిజెపి నాయకులు అజ్మతుల్లాఖాన్, బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా మనోహర్‌రెడ్డి

బి.కొత్తకోట: తంబళ్లపల్లె నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా ఎస్.మనోహర్‌రెడ్డి ఆరవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన పార్టీ ప్రతినిధుల సమావేశంలో ఈ మేరకు ఎన్నిక నిర్వహించగా జిల్లా కార్యదర్శి నరసింహులు కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో కార్యవర్గ సభ్యులుగా కే.అంజనప్ప, ఎస్.బాషర్‌ఖాన్, జి.రఘునాథ్, ఎం.అష్రఫల్లీ, ఎస్.నిజాముద్దీన్, ఎస్.సలీంబాషా, పి.నారాయణ స్వామి, ఎస్.తంబయ్యశెట్టి, అమరావతి, ఎం.హరికుమార్, మల్లికార్జున, శంకర, జవహర్‌బాబు, సభ్యులుగా హెచ్.సమీవుల్లా, ఎం.గంగులప్ప, టి.మంజునాథ, రామచంద్ర, వేంనారాయణ, డి.బాబు, కుమార్, రెడ్డెప్ప, చౌడప్పలను ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే బి.కొత్తకోట మండల కార్యదర్శిగా జి.రఘునాథ్, సహాయ కార్యదర్శిగా జవహర్‌బాబు, బి.కొత్తకోట పట్టణ కార్యదర్శిగా ఎం.అష్రఫల్లీ, సహాయ కార్యదర్శిగా పి.మంజునాథ్‌ను ఎన్నుకొన్నామని తెలిపారు.

సింగల్‌విండో అధ్యక్షుడిగా వెంకట్రమణనాయుడు



ప్రమాణస్వీకారం చేస్తున్న వెంకట్రమణనాయుడు

కలకడ : కలకడ సింగల్‌విండో అధ్యక్షుడిగా మద్దిపట్ల వెంకట్రమణ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో సీనియర్‌గా ఉండి సేవలు అందించిన వెంకట్రమణనాయుడుకు గుర్తింపు ఇచ్చినట్లు తెలిపారు. డైరెక్టర్లుగా బి.గిరిజమ్మ, యం.వెంకట్రమణలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగిమళ్ళ మధుసూదన్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌నాయుడు, రవిప్రకాష్‌నాయుడు, సూర్యప్రకాష్‌నాయుడు, బివిస్వామి, మల్లికార్జుననాయుడు, చిట్టి, పాతూరి.శ్రీకాంత్, సాయిలోకేష్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ట

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.1.07 కోట్లు మంజూరు
- హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు
- ప్రత్యేక పూజలు, హోమంలో వస్త్ర సమర్పణ



హోమంలో వస్త్ర సమర్పణ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట / తంబళ్లపల్లె: తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు పంచాయతీలోని చిన్నమాచిరెడ్డిగారిపల్లెలో వెలసిన ఆవుదేవర శ్రీవీరభద్రస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు పూర్తి కావడంతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ ముగింపు వేడుక సోమవారం వైభవంగా నిర్వహించారు. శిథిలావస్థలోని ఈ ఆలయ జీర్ణోద్ధరణ కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.1.07 కోట్లను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మంజూరు చేయించగా ఆలయ పనులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులమీదుగా ప్రారంభం అయ్యాయి. ఈ పనులన్నీ పూర్తి ఆలయం సిద్ధం కావడంతో గత శనివారం నుంచి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా ముగింపు వేడుకల్లో భాగంగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, యజమాన సంకల్పం, పంచ గవ్య, యాగశాల, కళాహోమం, మూర్తి హోమం, సర్వాహుతి (ప్రాణ ప్రతిష్ట), యమాన వస్త్ర సమర్పన, విశేష ద్రవ్యాహుతి, మహా పూర్ణాహుతి, గోపూజ, మహా మంగళహారతి, యాత్రాదానం, మహా కుంభాభిషేకం, మహా అభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పెద్దమండ్యం సింగిల్‌విండో మాజీ చైర్మన్ కలిచర్ల సుధాహరరెడ్డిలు హోమ, పూజ కార్యక్రమాలకి హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వీరి చేతులమీదుగా హోమంలోకి యాజమాన వస్త్ర సమర్పన, విశేష ద్రవ్యాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. తర్వాత పెద్దిరెడ్డి, ద్వారకనాథరెడ్డిలు కలశాలతో ఆలయ ప్రదక్షిణ అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమాలను కన్నెమడుగు దాయదారుల ఆధ్వర్యంలో నిర్వహించగా పెదబాబు రామకృష్ణారెడ్డి, చినబాబు రవిశంకర్‌రెడ్డి, బిందుసాగర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆలయదేవరపెద్ద కేశవరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, కావడిభక్తుడు కుమారరెడ్డి, పిన్నపెద్ద మాచిరెడ్డి, దేవరబండి రథసారథి రామచంద్రారెడ్డి, అర్చకులు శివారెడ్డి, రామనాథరెడ్డి పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనం



ముదివేడులో పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

బి.కొత్తకోట: మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సోమవారం తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు పంచాయతీలోని ఆవుదేవర శ్రీవీరభద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకకు హరజయ్యేందుకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలతో కలిసి ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సరిహద్దు అమ్మచెరువుమిట్ట నుంచి ఆయన ఘనస్వాగతం లభించింది. అంగళ్లు బైపాస్, ముదివేడు క్రాస్, ముదివేడు, మఠం, కన్నెమడుగుల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. శాలువలు, పూలమాలలతో సత్కరించారు. పార్టీ నేత కొండా సిద్దార్థ మాజీ మంత్రి పెద్దిరెడ్డిని సత్కరించబోగా సిద్దార్థకే సత్కరించి ఆప్యాయంగా పలుకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పల్లెల్లో మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కురబలకోట, బి.కొత్తకోట, ములకలచెరువు, తంబళ్లపల్లె మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

సైబర్ నేరాల నివారణపై అవగాహన

కలికిరి: సైబర్ నేరాల నివారణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కలికిరి ఇన్‌చార్జ్ ఎస్‌ఐ రహీం అన్నారు. కలికిరి స్టేషన్ శక్తి టీం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, శక్తి యాప్ వినియోగం, ఉపయోగాలు, ర్యాగింగ్ నివారణ తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. విద్యార్థినులకు అండగా ఉన్న శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరు ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎస్.శ్రీనివాసులు, అధ్యాపకులు, శక్తి టీం హెచ్‌సీ దశరథ, పీసీ కల్పన పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు

- ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ రావాలని ప్రత్యేక పూజలు
- 108 కొబ్బరికాయలు కొట్టిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



మిథున్‌రెడ్డికి బెయిల్ రావాలని మంజునాథస్వామి ఆలయంలో టెంకాయలు కొట్టిన మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, నిసార్‌అహ్మద్ తదితరులు

మదనపల్లె రూరల్ : పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కొలేక అక్రమ కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. సోమవారం వైఎస్సార్ సీపీ లోక్‌సభపక్షనేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై కూటమిప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో బెయిల్ రావాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని సీటీఎం రోడ్డు శ్రీ మంజునాథస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్ తిప్పారెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, యువనాయకులు డి.హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో 108 కొబ్బరికాయలు కొట్టి, ఎంపీ మిథున్ రెడ్డి పేరుతో అర్చన చేయించారు. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...పెద్దిరెడ్డి కుటుంబం రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేని చంద్రబాబు అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. కూటమిప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, రెడ్‌బుక్ రాజ్యాంగంతో భయపెట్టాలని చూసినా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడే ప్రసక్తి లేదన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఏడాదికాలంలోనే ప్రజాగ్రహానికి గురై, ప్రజల విశ్వసనీయత కోల్పోయిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నింటినీ గమనిస్తున్నారని, కక్షపూరిత, కుట్ర రాజకీయాలను తిప్పికొట్టి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పోతబోలు నాగరాజ, కొమ్మేపల్లె శ్రీనివాసులురెడ్డి, పీఎస్.రెడ్డి, గుండ్లూరు రఫీ, ఆర్‌ఐ రమణారెడ్డి, రఘునాథరెడ్డి, మస్తాన్‌రెడ్డి, చరణ్, కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, పాల్‌చంద్రశేఖర్, సింధలూరి రజని, మహేష్, ఎల్‌ఐసీ.సుధాకర్, అపర్ణ, వినుతాభాయి, నూర్ మొహిద్దీన్‌ఖాన్, శ్యామల, నాగమణి, రోలింగ్ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

నేలమల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలు

నిమ్మనపల్లె: అక్రమ కేసులో అరెస్టయిన రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని శ్రీ యోగ నేలమల్లేశ్వరస్వామి ఆలయంలో నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి నాయకులతో కలిసి సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులపై రాజకీయ కక్షలతో అక్రమంగా కేసులు పెట్టారన్నారు. కడిగిన ముత్యంలా ఎంపి మిథున్ రెడ్డి మద్యం కేసులో బయటకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, గంగాధర, ఆదినారాయణ, యోగానంద రెడ్డి, సుధాకర, చింతలవారిపల్లె రవి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బస్సులు కండీషన్‌లో ఉంచాలి

-జిల్లా ప్రజారవాణాధికారి రాము

మదనపల్లె సిటీ: బస్సులు మంచి కండీషన్‌లో ఉంచాలని జిల్లా ప్రజారవాణాధికారి పి.రాము అన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ-1,2 డిపోలను సందర్శించి గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈనెల 15వతేదీ నుంచి మహిళా ఉచిత ప్రయాణం పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. డబ్ల్యుఫ్‌టీ టికెట్ ఇచ్చు విధానం సిబ్బందికి తెలియజేశారు. ప్రయాణికుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎంలు మూరే వెంకటరమణారెడ్డి, అమరనాథ్, సీఐ రేవతి, ఎంఎఫ్‌లు రవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో పీలేరు జట్టు విజయం

పీలేరురూరల్ : యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో పీలేరు జట్టు విజయం సాధించిట్లు యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన పోటీల్లో క్రికెట్ పోటీల్లో పీలేరు జట్టు విజేతగా నిలవగా, రాజంపేట జట్టు రన్నర్‌గా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ జోహార్ నిలిచారు. చదరంగం పోటీలో రాజంపేటకు చెందిన నాగేంద్ర మొదటి బహుమతి, కలకడకు చెందిన సుబ్బరాయుడు ద్వితీయ బహుమతి సాధించారు. విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఒక్కొక్క ప్రాంతంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, ట్రెజరర్ చంద్రశేఖర్, కార్యదర్శులు అక్రంబాష, రమణమూర్తి, నాయకులు సుధాకర్, చంద్రశేఖర్, నరసరాజు, వెంకటరమణ, విజయకుమార్, రాజు, జోహార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనిచేయని సెల్‌ఫోన్‌లు తీసుకోండి





మదనపల్లె ఐసీడీయస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల నిరసన, బి.కొత్తకోటలో..

మదనపల్లె రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు ప్రభుత్వం పంపిణీ చేసిన సెల్‌ఫోన్‌లు, పోషణ్ ట్రాకర్, బాలసంజీవని యాప్స్ అప్‌లోడ్‌కు సహకరించడం లేదని, ఎఫ్‌ఆర్‌ఎస్‌కు పనిచేయడం లేదని వాటిని వెనక్కి తీసుకుని తమపై పనిభారం తగ్గించాలని అంగన్‌వాడీలు ఆందోళన బాట చేపట్టారు. సోమవారం ఐసీడీయస్ కార్యాలయం ఎదుట ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మధురవాణి, రాజేశ్వరిలు మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్, ఓటీపీ, ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని ప్రభుత్వం పెట్టిన నిబంధనతో అంగన్‌వాడీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరుకులు అన్నీ ఒక్కసారిగా రావడం లేదని, నెట్ సిగ్నల్ రాకపోవడం, సర్వర్ పనిచేయకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందిపడుతున్నారన్నారు. సెంటర్ నిర్వహణకు ట్యాబులతో పాటు 5జీ నెట్‌వర్క్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పని ఒత్తిడి భరించలేం...మీ మొబైళ్లు మాకొద్దు

బి.కొత్తకోట: ఒకటికాదు ఎన్నో పనులు..ఆలస్యం కాకూడదు, స్కూలులో పసిపిల్లలను చూసుకోవాలి, పని చేయని మొబైళ్లతో యాప్‌ల నిర్వహణ కష్టంగా ఉంది.. మేం ఈ పనులు చేయలేమంటూ సోమవారం స్థానిక సీడీపీఓ కార్యాలయం ఎదుట బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పని భారం తగ్గించి కొత్త ట్యాబ్‌లను ఇవ్వాలని, యాప్ విధానంలో మార్పులు తేవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకురాళ్లు మాట్లాడుతూ కార్యకర్తలకు వేతనాలు పెంచాలని ఆందోళనలు చేసినా ప్రభుత్వం ఇప్పటిదాక స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థికి అందించే పౌష్టికాహారంపై ఫేషియల్ క్యాప్చర్ విధానం అమలు చేసి ఫోటోలను అప్‌లోడ్ చేసేందుకు పాత ఫోన్లతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని యాప్‌లో తొమ్మిది అంశాలపై వివరాలను ప్రతిరోజూ నమోదు చేయాలని, నెట్‌వర్క్ సమస్యలతో ఫోన్లు పనిచేయడం లేదన్నారు. మూడు మండలాల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తల మొబైల్ ఫోన్లను క్లస్టర్‌వారీగా మూటలు కట్టి సీడీపీఓ కార్యాలయంలో అప్పగించారు. కార్యక్రమంలో బి.కుమారి, వాణీ, సి.శాంతమ్మ, డి.సరస్వతి, బి.అనసూయ, ఎం.శివమ్మ, రమాదేవి, శ్రీదేవి, అనూరాధ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నారవమాను గంగమ్మ సేవలో బీసీ కమిషన్ సభ్యులు



నారవమాను గంగమ్మను దర్శించుకున్న జన్నే శేషాచలపతినాయుడు దంపతులు

మదనపల్లె రూరల్ : మండలంలోని పాన్నేటిపాలెం పంచాయతీ పనసమాకులపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ నారవమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు జన్నే శేషాచలపతినాయుడు, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ పాల్గొన్నారు. సోమవారం జన్నే శేషాచలపతినాయుడు, భార్య కిరణ్మయి దంపతులతో కలిసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయనిర్వాహకులు రాజు, పతి, రమణలు వారికి ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పనసమాకులపల్లె గ్రామస్తులు కలిసికట్టుగా ఐకమత్యంతో అమ్మవారి ఆలయాన్ని నిర్మించి, రెండురోజుల పాటు వేడుకగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు జన్నే సుబ్బానాయుడు, కౌన్సిలర్ సుగుణ, ఆంజనేయులు, మయూరిరఘునాథరెడ్డి, రేవతి, రాజశేఖర్, భాస్కర, బయ్యారెడ్డి, వై.ఆనంద, కే.వి.రమణ, ఈ.చలపతి, కే.నాగరాజ పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను తొలగించాలి

– సబ్ కలెక్టర్‌కు సీపీఐ నాయకుల వినతి



పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ మేఘస్వరూప్

మదనపల్లె రూరల్ : మండలంలోని కొత్తవారిపల్లె పంచాయతీ ఆర్.సీ.వడ్డిపల్లెలో గ్రామస్తులు కొన్నేళ్లుగా వినియోగిస్తున్న నడకదారికి అడ్డుగా కట్టిన గోడను తొలగించాలని సీపీఐ నాయకులు, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌కు ఫిర్యాదుచేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజాసమస్యలపై సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ అర్జీలను స్వీకరించారు. ప్రజాసమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. కొత్తవారిపల్లె పంచాయతీ ఆర్.సీ.వడ్డిపల్లెలో నడకదారిలో తమకు పట్టా ఉందని, దారి వదిలేది లేదంటూ కొందరు గోడ కట్టేశారన్నారు. అడిగితే గొడవలకు దిగుతున్నారన్నారు. ఈ విషయమై మూడువారాల క్రితం పీజీఆర్ఎస్‌లో వినతిచేస్తే..మదనపల్లె ఆర్ఐకు ఆదేశించారన్నారు. అయితే ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో గ్రామప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు తోపుకృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళీ, ఏఐఎస్ఎఫ్ మాధవ్ తదితరులు ఫిర్యాదుచేశారు.

సీఎం సహాయనిధి మంజూరు చేయండి

మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె పంచాయతీ టీచర్స్‌కాలనీలో నివాసం ఉంటున్న కొరపాటి ప్రభావతి బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుతూ చికిత్సల కోసం రూ.15లక్షల వరకు ఖర్చుచేసుకున్నట్లు తెలిపింది. ఒంటరి మహిళనైన తనకు వ్యాధి కారణంగా జీవనం కష్టంగా ఉందని, వ్యాధి కోసం ఖర్చుచేసుకున్న మొత్తాన్ని సీఎం సహాయనిధి - - - తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లో ప్రజల నుంచి సర్వేపై వచ్చిన అర్జీలు అధికసంఖ్యలో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వే లక్ష్మీనారాయణ, వెంకటరమణనాయుడులను ఆదేశించారు. ఈ సందర్భంగా మదనపల్లె మండలంలో సర్వే సమస్యలు అధికంగా ఉన్నాయని, మండల సర్వేయర్ సకాలంలో స్పందించకపోవడంతో అర్జీలు పరిష్కరించలేకపోతున్నామని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ధర్మం జీవితానికి మూల ధనం

-తిరువణ్ణామలై స్వామి ప్రేమానంద పురి



జంగావారిపల్లెలో స్వామి ప్రేమానంద పురి

కురబలకోట: మనిషి ధర్మ బద్ధంగా జీవిస్తూ నిజాయితీగా బతికే జీవన విధానాన్ని పాటించాలని తిరువణ్ణామలై సాధన కుటీర్ స్వామి ప్రేమానంద పురి ఉద్బోధించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీసీబీ మాజీ డైరెక్టర్, మాజీ కురబలకోట మండల సింగిల్ విండో అధ్యక్షురాలు, కీలక వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు జంగావారిపల్లె గంగసాని అరుణమ్మ ఆధ్వర్యంలో జంగావారిపల్లెలో సోమవారం సత్సంగం నిర్వహించారు. పూర్ణానంద స్వామి సహచర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో స్వామి ప్రేమానంద పురి మాట్లాడుతూ లోకంలో సంపద, డబ్బు, ఆస్తిపాస్తులు ఇవన్నీ తాత్కాలికమేనన్నారు. నిజాయితీకి దూరంగా పోతే జీవితం నిస్సారంగా మారుతుందన్నారు. బాహ్య సౌందర్యం కన్నా అంతర్గత ప్రేరణ గొప్పదన్నారు. సంపాదనే ధ్యేయంగా పనిచేయరాదన్నారు. గర్వరహితులే ఎక్కువ మంది విజ్ఞానులుగా ఉంటారన్నారు. ధర్మం, నిజాయితీ సమాజ శ్రేయస్సుకు పునాది లాంటివన్నారు. ముఖ్యంగా మనిషి జీవితానికి సార్థకత కలగడానికి ధర్మాన్ని ఆచరించడమే మార్గమని గుర్తుంచుకోవాలన్నారు. అన్ని బంధాల నుండి విడుదల కావడమే మోక్షానికి అర్హత అన్నారు. భ్రమరాంబ, సరోజిని, పద్మజ, గీతమ్మ, నులక మనోహర్‌రెడ్డి, లక్ష్మన్న, రాజా, గౌతమి, జంగా లలితమ్మ, రాధ, కీర్తన, అంగళ్లు మాజీ సర్పంచ్ పోరెడ్డి పద్మావతమ్మ, రుక్మిణి పాల్గొన్నారు.

మోసం తప్ప అభివృద్ధి ఎక్కడుంది?

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్



బాబు షూరిటీ మోసం గ్యారంటీ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్‌లను ఆవిష్కరిస్తున్న నిసార్ అహ్మద్

నిమ్మనపల్లె : చంద్రబాబు ఏడాదిన్నర పాలనలో మోసం తప్ప అభివృద్ధి ఎక్కడుందని వైఎస్సార్ సీపీ మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ ప్రశ్నించారు. సోమవారం మండలంలోని రెడ్డివారిపల్లె, బండ్లపై, ముష్టూరు, తవళం, గ్రామ పంచాయతీలలో బాబు షూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి తో కలిసి ఇంటింటికి వెళ్లి, ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన అబద్ధపు హామీల మేనిఫెస్టోను క్యూఆర్ కోడ్ ఆవిష్కరించి, కోడ్ స్కాన్ చేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనిగా పెట్టుకుని, అక్రమ కేసులు బనాయించి, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందన్నారు. రాజకీయంగా ఎదుర్కోవడం చేతకాక తప్పుడు కేసులు పెడుతోందన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా పాలన గాలికి వదిలేసి,అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఐదు కోట్ల మంది ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచడం వైయస్సార్సీపి ప్రతి కార్యకర్త నాయకుడు బాధ్యతగా తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలోని ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి, బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ చెంగ్రాయుడు, సీనియర్ నాయకులు గార బురుజు రమణారెడ్డి, రఘునాథ రెడ్డి, నరేంద్ర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, గోపాలకృష్ణ, చింతల వారి పల్లి రవి, యోగానంద రెడ్డి, రెడ్డి శివకష్ణ, సుధాకర, రవితేజ, మల్లికార్జున, ఖాదర్ బాషా, నాగార్జున, చంద్ర పాల్గొన్నారు.

వైభవంగా నేల మల్లేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట



స్వామివారి కల్యాణోత్సవం

నిమ్మనపల్లె: మండలంలోని ప్రసిద్ధ స్వయంభూ శైవాలయం నేల మల్లేశ్వర స్వామి ఆలయంలో యోగ నేలమల్లేశ్వర స్వామి వారి కలాన్యాస శిఖర జీవధ్వజ ప్రతిష్టాసహిత శ్రీ కామేశ్వరి,శ్రీ మహాగణపతి పునః ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు సోమవారం ఈఓ మంజుల ఆధ్వర్యంలో అర్చకుల బృందం వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా మూడు గర్భాలయాలు స్వామివారి అంతరాలయ నిర్మాణం పూర్తి అయింది. మూడు రోజులుగా పునః ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా శనివారం మహా గణపతి పూజతో కార్యక్రమము ప్రారంభమై, ఆదివారం శిఖర కలశ స్థాపన, జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట పూర్తి చేశారు. సోమవారం నేలమల్లేశ్వర స్వామి కలాన్యాసం మహాగణపతి, కామేశ్వరి అమ్మవారి పునః ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆలయ ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించి స్వామివారిని దర్శించుకున్నారు.

ఇంజినీరింగ్ విద్య భవిష్యత్తుకు పునాది

మదనపల్లె సిటీ: ఇంజనీరింగ్ విద్య భవిష్యత్తుకు బలమైన పునాదని ఆదిత్య ఇం.ఇనీరింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక చిత్తూరురోడ్డులోని కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. కాలేజీలో అడుగుపెడుతున్న మొదటి రోజు నుంచి మీ లక్ష్యాలను ఖరారు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమను నిరంతరం మెరుగుపరుచుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములయ్యే దిశగా నడవాలన్నారు. అనంతరం కాలేజీ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు, కాలేజీ సెక్రటరీ రామమోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో చంద్రబాబు విఫలం



చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు

పెద్దమండ్యం: ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యారని మాజీ జెడ్పీటీసీ గుర్రం రమేష్ అన్నారు. మండలంలోని సీ గొల్లపల్లె, పాపేపల్లె గ్రామాలలో సోమవారం బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు ఇచ్చిన హామీలు, హామీల విస్మరణపై ప్రజలకు వివరించారు. 15 నెలల బాబు పాలనలో గ్రామాలలో ఎక్కడ అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు టి జయచంద్రారెడ్డి, జి.శారదమ్మ, సర్పంచ్‌లు కంటి విశ్వనాధరెడ్డి, పీరాన్‌బి, ఎంపీటీసీలు బోడెం రవితేజ, మంచూరి జయరాం, బోడిమాని గీత, మండల కన్వీనర్ కన్నపు రెడ్డెప్పరెడ్డి, నాయకులు బోడిమాని రామిరెడ్డి, పీరన్న, కోసూరి రాజు, గల్లానరసింహులు, నాగేశ్వర పాల్గొన్నారు.